DD9 వాస్తవాలు పలుకు
వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 13-05-2026

# పెద్దపల్లి నియోజకవర్గాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుతున్నాం

- రూ. 6 కోట్లతో సబ్బితం గౌరి గుండాల జలపాతం అభివృద్ధి.
- పెద్దపల్లి ప్రాంతాన్ని ఆహ్లాదకరంగా మారుస్తాం.
- రూ. 43 లక్షలతో ప్లాస్టిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ యూనిట్.



3





# అత్తాపూర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

## 10 మంది నిందితుల గుర్తింపు, 8 మంది అరెస్ట్

- గంజాయి వివాదమే హత్యకు కారణమని ప్రాథమిక విచారణలో వెల్లడి
- మీడియా సమావేశంలో వెల్లడించిన డీసీపీ శ్రీనివాస్

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఖుషి ఫంక్షన్ హాల్, పిల్లర్ నెం.223 సమీపంలో జరిగిన హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు.టాస్క్ ఫోర్స్, రాజేంద్రనగర్ పోలీసుల సహకారంతో ఒకే రోజులో కేసును పరిష్కరించినట్లు డీసీపీ శ్రీనివాస్ మీడియా సమావేశంలో వెల్లడించారు. మృతుడు మెహిదీపట్నం లాంగర్ హౌస్ కు చెందిన మహ్మద్ హుస్సేన్ అలియాస్ వసీమ్ (24)గా గుర్తించారు. ఏసీ టెక్నీషియన్ గా పని చేస్తున్న వసీమ్ పై మే 9న దాడి జరగగా,చికిత్స పొందుతూ మే 10 తెల్లవారుజామున ఉస్మానియా ఆస్పత్రిలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక విచారణలో గంజాయి సరఫరా వ్యవహారంలో మృతుడు,నిందితుల మధ్య వివాదాలు ఉన్నట్లు గుర్తించినట్లు డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. రాజేంద్రనగర్ మే 12 డిడి 9 వార్త

2





## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

స్వామి వారిని దర్శించుకున్న ఏపీలోని గన్నవరం ఎమ్మెల్యే

3

## భద్రాచలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



2

దాసాంజనేయస్వామి వారికి ఏకాంత విశేష స్నపనం

## కిస్మత్‌పూర్ బస్తీ దవాఖానలో టిబి నిర్ధారణ ఎక్స్‌రే శిబిరం

186 మందికి ఓపీ సేవలు, 62 రక్త నమూనాలు సేకరణ

ఆరోగ్య పరీక్షల్లో వైద్య బృందం విస్తృత సేవలు

2



# అత్తాపూర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

- **10 మంది నిందితుల గుర్తింపు,8 మంది అరెస్ట్**
- **గంజాయి వివాదమే హత్యకు కారణమని ప్రాథమిక విచారణలో వెల్లడి**
- **మీడియా సమావేశంలో వెల్లడించిన డీసీపీ శ్రీనివాస్**



**రాజేంద్రనగర్ మే 12 డిడి 9 వార్త**

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఖుషి ఫంక్షన్ హాల్, పిల్లర్ నెం.223 సమీపంలో జరిగిన హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు.టాస్క్‌ఫోర్స్, రాజేంద్ర నగర్ పోలీసుల సహకారంతో ఒకే రోజులో కేసును పరిష్కరించినట్లు డీసీపీ శ్రీనివాస్ మీడియా సమావే శంలో వెల్లడించారు.

మృతుడు మెహిదీపట్నం లాంగర్ హౌస్‌కు చెందిన మహ్మద్ హుస్సేన్ అలియాస్ వసీమ్ (24) గా గుర్తించారు. ఏసీ టెక్నీషియ న్‌గా పని చేస్తున్న వసీమ్‌పై మే 9న దాడి జరగగా,చికిత్స పొందుతూ మే 10 తెల్లవారుజామున ఉస్మాని యా ఆస్పత్రిలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.ప్రాథమిక విచారణలో గంజాయి సరఫరా వ్య వహారంలో మృతుడు,నిందితుల మధ్య వివాదాలు ఉన్నట్లు గుర్తిం చినట్లు డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. గంజాయి కోసం రూ.700 అడ్వా న్స్ తీసుకుని సరుకు ఇవ్వకపోవ డం, డబ్బులు తిరిగి ఇవ్వకపోవడం కారణంగా గొడవలు పెరిగినట్లు వెల్లడించారు.మే 9 రాత్రి ఖుషి ఫంక్షన్ హాల్ సమీపంలో వసీమ్‌ను అడ్డగించిన నిందితులు అతనిపై దాడి చేసి,అనంతరం మరో ప్రాం తానికి తీసుకెళ్లి మళ్లీ దారుణంగా కొట్టినట్లు విచారణలో తేలిందని ఆయన పేర్కొన్నారు. తరువాత ఏజీ కాలేజ్ మెయిన్ గేట్ వద్ద వదిలేసి పరారైనట్లు తెలిపారు.

సీసీటీవీ ఫుటేజ్,సాంకేతిక ఆధా రాలు,ప్రత్యక్ష సాక్షుల సహాయంతో పోలీసులు మొత్తం 10 మందిని గుర్తించగా,అందులో 8 మందిని అరెస్ట్ చేసినట్లు డీసీపీ తెలిపారు. ఇందులో 8 మంది గంజాయి సేవించి నట్టు నిర్ధారణ అయ్యింది.మరో వ్యక్తిపై విచారణ కొనసాగుతోంద న్నారు.

అరెస్ట్ అయిన వారిలో కొంగళ్ల ప్రశాంత్,మిట్ట జగదీష్,రామ్ రోషన్ యాదవ్,గరుడ తరుణ్ కుమార్,అరుకల నిఖిల్,గుల్లు లోత్ రాజ్‌కుమార్,కాపులూరి వెంగల్‌రావు అలియాస్ వెంగా ,మంకాల ప్రశాంత్ అలియాస్ సోను,జన్‌వాడే సోను ఉన్నారు. కేసుకు సంబంధించి ఈకో ఈవీ వాహనం,మొబైల్ ఫోన్లు, యాక్టివా స్కూటీ,ప్యాషన్ బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను రిమాండ్ తరలించ డం జరిగింది.

ఘటనపై వేగంగా స్పందించి కేసును ఛేదించిన అత్తాపూర్ పోలీస్ బృందాన్ని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించినట్లు డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.



# కిస్మత్‌పూర్ బస్తీ దవాఖానలో టిబి నిర్ధారణ ఎక్స్‌రే శిబిరం

- **186 మందికి ఓపీ సేవలు, 62 రక్త నమూనాలు సేకరణ**
- **ఆరోగ్య పరీక్షల్లో వైద్య బృందం విస్తృత సేవలు**

**రాజేంద్రనగర్ మే 12 డిడి 9 వార్త**

కిస్మత్‌పూర్‌లోని బస్తీ దవాఖా నలో టిబి నిర్ధారణ కోసం ప్రత్యేక ఎక్స్‌రే శిబిరాన్ని వైద్య బృందం నిర్వహించింది. టిబి వ్యాధి ప్రాథమిక నిర్ధారణ,చికిత్సపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో డా.శ్రీదేవి ఇన్‌చార్జ్‌గా వ్యవహరించగా, డా.అనుష్,డా. శ్రీవాణి,డా. గాయత్రి వైద్య సేవలు అందించారు.మొత్తం 186 మంది ఓపీ సేవలు పొందగా, 62 రక్త నమూనాలు సేకరించారు. అదనంగా 5 గురు రోగులకు ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించినట్లు వైద్య బృందం తెలిపింది.

కార్యక్రమంలో హెచ్ ఈఓ సల్మాన్ రాజ్,ల్యాబ్ టెక్నీషియన్ స్వప్న,టిబి ఇన్‌చార్జ్ డా.రహీ మ్,ఆరోగ్య సిబ్బంది,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.శిబిరాన్ని మాజీ వార్డ్ సభ్యుడు మన్నే నవీన్ ముదిరాజ్ దగ్గరుండి పర్యవేక్షించారు.ప్రజల కు సమయానికి ఆరోగ్య పరీక్షలు అందించడంతో పాటు టిబి వ్యాధి నియంత్రణపై అవగాహన పెంచే దిశగా ఈ శిబిరం ఉపయోగపడిం దని వైద్య అధికారులు తెలిపారు.





# భద్రాచలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

- **దాసాంజనేయస్వామి వారికి ఏకాంత విశేష స్నపనం**

**భద్రాచలం , మే 12 , డిడి9 వార్త**

భద్రాచంలో హనుమాన్ దీక్షల విరమణ మంగళవారం గనంగా జరిగింది. తెల్లవారుజామున 3 గంటలకే రామాలయాన్ని తెరిచి సు ప్రభాత సేవ నిర్వహించారు. అదేవి ధంగా హనుమాన్ దీక్షితులు వేకువ జాము నుంచే పవిత్ర గోదావరి నదికి చేరుకొని పుణ్య స్నానాలు ఆచరిం చారు. జై శ్రీరామ్. జై హనుమాన్, జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అంటూ మస్మరణతో తమ ఆరాధ్య దైవమైన భద్రాద్రి రామయ్యను దర్శించుకు నేందుకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. హనుమాన్ దీక్షితులు తమ శిరస్సుపై ఇరుముడి ధరించి తెల్లవా రుజామున మూడు గంటల నుంచే క్యూలైన్లలో బారులు తీరారు. స్వామి వారిని దర్శించుకున్న తరువాత ఇరుముడిని అంజనే యస్వామి ఆలయంలో సమర్పించారు. కాగా దేవస్థానం అధికారులు హనుమాన్ భక్తుల కోసం శీఘ్ర దర్శనం, దేవస్థా నం ఉచిత నిత్యన్నదాన సత్రంలో అన్న ప్రసాద అందిచేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వరంగల్, కరీం నగర్, నిజామా బాద్, ఆదిలాబాద్ తదితర ఉమ్మడి జిల్లాల నుంచి వేల సంఖ్యలో తరలొచ్చారు. సుమారు 30 వేల మంది హనుమాన్ దీక్షితు లు దర్శించుకున్నట్లు దేవస్థానం వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాగే దాసాంజనేయస్వామికి ఏకాంత విశేష స్నపనం నిర్వహిం చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు భద్రాదలంలోని బ్రిడ్జి సెంటర్ వద్ద ఉన్న అభయాం జనేయస్వామి ఆలయంలో కూడా దీక్షా విరమణ గావించారు. ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామి ఆలయంలో వైదిక సిబ్బంది సమక్షంలో హనుమాన్ దీక్షితుల విరమణ కోసం ప్రత్యేక పూజ, హనుమత్ హోమం, సామూహిక సహస్రనామార్చన పూజలు నిర్వ హించారు. హనుమాన్ భక్తులు దీక్షా విరమణ గావించారు. తాతగుడి సెంటర్లో, వెంకటేశ్వర కాలనీలోని ఆంజనేయస్వామి వారి ఆలయాల్లో కూడా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అన్నదానం నిర్వహింవారు.



# జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు పొందిన తెలుగు వార్త దినపత్రిక రిపోర్టర్ మేకల కార్తీక్

**డిడి9వార్త / రామగుండం మే 13:**

తెలుగు వార్త దినపత్రిక 5వ వార్షికోత్సవ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజ యవాడ నగరంలో ఉన్న హను మంతురాయ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ ప్రతినిధు లు, జర్నలిస్టులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగు వార్త ది నపత్రిక అభివృద్ధికి కృషి చేస్తున్న జర్నలిస్టులను సంస్థ యాజమా న్యం సన్మానించింది. కొంతకా లంగా సంస్థలో సమర్థవంతంగా పనిచేస్తూ వార్తా రంగంలో విశేష సేవలు అందిస్తున్న పలువురు జర్నలిస్టులకు “జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు” ప్రదానం చేశారు. అందులో భాగంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండ లానికి తెలుగు వార్త దినపత్రిక ప్రతినిధిగా విధులు నిర్వహిస్తున్న గోదావరిఖని పట్టణానికి చెందిన మేకల కార్తీక్ కు జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందజేశారు. ఈ అవార్డును తెలుగు వార్త దిన పత్రిక యజమాని జలీల్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మేకల కార్తీక్ కు సహచర జర్నలిస్టులు, గ్రామస్తు లు, స్నేహితులు అభినందించా రు. వార్తా రంగంలో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# వేదా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ములుగులో 45 రోజుల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ముగింపు – అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేత

**ములుగు, డీ డీ 9 వార్త :**

వేదా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ములుగు పట్టణంలో 45 రోజుల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మహిళలకు స్వయం ఉపాధి అవ కాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సొసైటీ అధ్యక్షుడు జనార్ధ న్ నోముల తెలిపారు.

ఈ శిక్షణలో పాల్గొన్న మహిళ లకు కుట్టు మిషన్ వినియోగం, డ్రెస్సుల కట్టింగ్, స్టిచింగ్ వంటి అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు. కార్యక్రమం ముగింపులో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా జనార్ధన్ నోముల మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇటువంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణ లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ఉచిత శిక్షణ కార్యక్రమా లు నిర్వహిస్తామని చెప్పారు.

శిక్షణ పొందిన మహిళలు వేదా



రూరల్ డెవలప్మెంట్ సొసైటీకి కృ తజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ అభ్యర్థులు మరియు ట్రైనర్ నాగవేణి పాల్గొన్నారు.





# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**చర్ల, మే 12 (డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలోని ఆయిల్ బంక్ సమీపంలోని మారుతీ నగర్ లో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో వైశాఖ శుద్ధ దశమి సందర్భంగా మంగళ వారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలుగు సంప్రదాయం ప్రకారం ఇది అత్యంత విశేషమైన రోజు కనుక భక్తులంతా రోజంతా ఉపవాసం ఉండి హనుమాన్ చాలీసా పఠనం, రామ, హనుమాన్ నామ జపం చేసి స్వామి వారి సేవలో తరించారు. శివ మహాపురాణం, రామాయణం మొదలైన గ్రంథాలలో హిందూ పురాణ కథల ప్రకారం ఈరోజును హనుమాన్ జయంతిగా జరుపుకుంటారు. హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు మంచిరాజు వెంకటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అశేష భక్తజనం పాల్గొని భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పఠించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆ అభయాంజనేయ స్వామి కరుణాకటాక్షాలను పొందారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయాలన్నీ భక్తులతో నిండి హనుమాన్ నామస్మరణతో మారుమ్రోగాయి. ఈ కార్యక్రమాన్ని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.





# పెద్దపల్లి నియోజకవర్గాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుతున్నాం

- **రూ. 6 కోట్లతో సబ్బితం గౌరి గుండాల జలపాతం అభివృద్ధి.**
- **పెద్దపల్లి ప్రాంతాన్ని ఆహ్లాదకరంగా మారుస్తాం.**
- **రూ. 43 లక్షలతో ప్లాస్టిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ యూనిట్.**
- **ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.**

**డిడి9వార్త / పెద్దపల్లి మే 13:**

పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో రూ. 6 కోట్లతో గౌరి గుండాల జలపాతం అభివృద్ధి పనులకు ప్రభుత్వ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసి అనంతరం మండలంలోని గౌరెడ్డిపేట గ్రామంలో రూ. 43 లక్షలతో ప్లాస్టిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .అనంతరం మాట్లాడుతూ..తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశం సబ్బితం జలపాతం అని ఇది పెద్దపల్లి మండలం, సబితం గ్రామం సమీపంలో గట్టు సింగారం కొండల నుండి ఉద్భవించి, వర్షాకాలంలో (జులై నుండి నవంబర్ వరకు) ఆకట్టుకునేలా ప్రవహిస్తుంది. పెద్దపల్లి నుండి 15 కి.మీ దూరంలో ఉన్న ఈ జలపాతం, స్థానికంగా "గౌరీ గుండాలుగా పిలవబడుతూ, దట్టమైన అటవీ ప్రాంతంలో సందర్శకులను ఆకర్షిస్తోందని రాష్ట ప్రభుత్వం రూ. 6 కోట్లతో జలపాతం అభివృద్ధి చేయడం జరుగుతుందని గత పాలకులు ఈ జలపాతాన్ని ఎన్ని సార్లు సందర్శించిన తట్టెడు మట్టికూడా తీసిన పాపాన పోలేదని కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత రూ. 6 కోట్లు వెచ్చించి అభివృద్ధి పరుస్తున్నామని అవసరమైతే జలపాతం అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చూపిస్తామని తెలిపారు. సబితం జలపాతాలు వర్షాకాలంలో గట్టుసింగారం కొండల నుండి నీరు ఉప్పొంగి ప్రవహించడంతో జలపాతాలలాగా మారి అద్భుతమైన దృశ్యాన్ని ఆవిష్కరిస్తాయి. దీనిని సందర్శించడానికి చాలామంది పర్యాటకులు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యాటకంగా ఆహ్లాదకరంగా తీర్చేందుకు జలపాతాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ యూనిట్ ద్వారా ప్లాస్టిక్ రా మెటీరియల్ తయారీ అవుతుందని తెలిపారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రాసెసింగ్ చేసి ముడి సరుకులు తయారు చేసి టైల్స్, దారం వాటికి ఉపయోగిస్తారని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, ఈ యూనిట్ వలన పర్యావరణ కాలుష్యం తగ్గి పరిశుభ్రత పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ యూనిట్ మహిళా సంఘాల సభ్యుల ఆద్వర్యంలో పని చేస్తుందని, దీనికి గ్రామస్థులు అందరు సహకరించని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, తహసీల్దార్,పర్యాటక అధికారులు గ్రామ సర్పంచులు, కొమ్ము సుజాత,నూనె సరోజన,మునిసిపల్ చెర్మన్ నుగుల్లా మల్లయ్య, మార్కెట్ చెర్మన్ కూర మల్ల రెడ్డి,పాలకవర్గం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.





# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

- **స్వామి వారిని దర్శించుకున్న ఏపీలోని గన్నవరం ఎమ్మెల్యే**

**భద్రాచలం , మే 12 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అలాగే స్వామి వారిని ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వరరావుకు వేద ఆశీర్వచనం అందజేసి దేవస్థానం తరపున తీర్థప్రసాదాలను ఆలయ ఈవో కె.దామోదర్‌రావు అందజేశారు.



# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

- **ప్రత్యేక పూజలు,భజనలు, అన్నదానంలో పాల్గొన్న**
- **రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్ మే 12 డిడి 9 వార్త**

శ్రీ హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలోని బుద్వేల్ గ్రీన్ సిటీ, నార్సింగి మంచిరేవుల గ్రామంతో పాటు పలు దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,తోకల శ్రీనివాస్ రెడ్డి శ్రీ మహావీర పవనసుత హనుమాన్, శ్రీ భక్త వీరాంజనేయ స్వామి దేవాలయాల్లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. తదుపరి ఏర్పాటు చేసిన భజన కార్యక్రమంలో భక్తులతో కలిసి పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి ఆంజనేయ స్వామిని స్మరిస్తూ భక్తి గీతాలు ఆలపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆంజనేయ స్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన చెరుపల్లి సాయిలు గారి వర్ధంతి కార్యక్రమం..

**మణుగూరు.మే 12 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం, సమితిసింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల పద్మశాలి భవన్ నందు మణుగూరు పద్మశాలి సంక్షేమ సంఘం మాజీ కార్యదర్శి శ్రీ చెరుపల్లి సాయిలు గారి వర్ధంతి కార్యక్రమాన్ని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టణానికి చెందిన సంఘ ప్రముఖులు పాల్గొని సాయిలు గారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నేతన్నలు మాట్లాడుతూ.. మణుగూరు పద్మశాలి సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం సాయిలు గారు చేసినటువంటి సేవలను కొనియాడారు.మణుగూరులో సంఘం స్థాపించిన నాటినుండి వారు జీవించి ఉన్నంత వరకు ఎంతో నిస్వార్ధంగా తమ సేవలు అందించారని స్మరించుకున్నారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి,మణుగూరు మండల పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కోటా శ్రీనివాస్,కార్యదర్శి కుర్రి నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వరపు రమేష్,సహాయ కార్యదర్శి కొలిపాక ప్రభాకర్, వెన్నం వెంకటరావు, గంగశెట్టి శ్రీనివాస్,ఆమంచి సత్యన్నారాయణ, ఇనగాల వెంకన్న,జాగిరపు కనకయ్య,అడిచెర్ల కొమరయ్య తదితర కులభాంధవులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోము

- **ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్లపై కుట్రలకు ఖండన..**



**డీ డీ 9 వార్త, ములుగు :**
కాంట్రాక్టు వ్యవస్థలో జీవో నెంబర్ 17 రద్దు చేయాలని ములుగు జిల్లా పాలనధికారికి మెమోరాండం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న.

ఈరోజు ములుగు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ యందు కలెక్టర్ గారికి మెమోరాండం అందజేస్తూ రాబోయే 2026 27 విద్యా సంవత్సరంగాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాలు మరియు వసతి గృహాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాంట్రాక్టర్లను అన్యాయం చేసే కాంట్రాక్టు వ్యవస్థ జీవో నంబర్ 17 రద్దు చేయాలి.ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులు భూక్య జంపన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పటి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేవెళ్ల బహిరంగ సభలో మాట్లాడుతూ ఎస్సీలకు 18 శాతం ఎస్టిలకు 12 శాతం బీసీలకు 42 శాతం కాంట్రాక్టర్లలో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న పద్ధతిని అనుసరిస్తూ ఈ ప్రభుత్వం కూడా ముందుకు వెళ్లాలని తక్షణమే జీవో నెంబర్ 17ని రద్దు చేయాలని ఒకవేళ రద్దు చేయని యెడల రద్దు చేసే వరకు న్యాయం కోసం పోరాటం చేస్తూ ఉంటామని డిమాండ్ చేశారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ,బీసీ గురుకులాలలో వసతి గృహాలలో విద్యార్థులకు,సిబ్బందికి అందుబాటులో ఉంటూ తమ పిల్లలుగా భావించి బిల్లులు సరైన సమయానికి రాకపోయినా అనేక నష్టాలు వస్తున్నప్పటికీ నష్టాలను భరించుకొని సర్వీస్ అందించడం జరుగుతుంది.కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాల విద్యార్థులకు అన్యాయం చేస్తూ సంపన్న వర్గాల కాంట్రాక్టర్లకు న్యాయం చేసే విధంగా ప్రాజెక్టు మెనీటరింగ్ యూనిట్ అనే పేరుతో జీవోను తీసుకొచ్చి విద్యార్థులపై ఒక కుట్రపూరితంగా బలవంతంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ కాంట్రాక్టర్లను వ్యవస్థకు దూరం చేసే విధంగా కుట్రలు చేస్తున్న పరిస్థితినీ తీవ్రంగా ఖండించారు.డి పి సి తో సంబంధం లేకుండా ఒక సిండికేట్ కాంట్రాక్ట్ వ్యవస్థని సృష్టించే విధంగా కుట్రలు జరుగుతున్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ జీవో నెంబర్ 17 రద్దు చేసి పాత టెండర్ విధానంలోకి వెళ్లాలని భూక్య జంపన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 17 రద్దు చేయకుంటే దశలవారీగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను కలుపుకొని రాష్ట్రంలో రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని భూక్య జంపన్న ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలకు, కాంట్రాక్టర్లకు అన్యాయం జరుగుతూ ఉంటే చూస్తూ ఊరుకోము పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని జంపన్న ప్రభుత్వాన్ని హెచ్చరించారు తక్షణమే జీవో నంబర్ 17 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలోబ రిగెలపల్లి సర్పంచ్ వీరబోయిన రాజేందర్, శ్రీనగర్ మాజీ సర్పంచ్ గుగులోత్ రామాల నాయక్, జాకారం ఉప సర్పంచ్ బొట్ల కార్తీక్, బిఆర్ఎస్ నాయకులు పాత్య కుమార్ కుమార్ స్వెరో నెట్వర్క్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల గణేష్, జిల్లా ఈసీ మెంబర్స్ పైడి, జిల్లా ఈసీ మెంబర్ ఈర్ల కవిరాజ్, నేరెళ్ల శ్రీకాంత్, శ్రీరాముల శ్రీనివాస్, రాజబోయిన సాంబయ్య, దొంత రాకేష్, నరేందర్, శంకర్ నాయక్, వంశీ, బిక్షపతి, రామచందర్, ప్రశాంత్, మునుపాక రఘుపతి, ఆరేపల్లి శ్రావణ్ కుమార్, గడ్డం శ్యాం బాబు, బలుగూరి జయంత్, కలువాల మోక్షజ్ఞ, వినోద్ కుమార్, బాలాజీ, పశువుల కార్తీక్, రాజు యాదవ్, రాజు గంగపుత్ర, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న 15 తులాల బంగారం, నగదు బ్యాంకు ప్రయాణికురాలికి అందజేత

- **డ్రైవర్ యం. ఎస్ ఖాన్ నిజాయితీ**




**భద్రాచలం , మే 12 డిడి9 వార్తా**
భద్రాచలంలో మంగళవారం ఓ ప్రయాణీకురాలు బస్సులో పోగొట్టుకున్న సుమారు 15 తులాల బంగారం, నగదు ఉన్న బ్యాగును బాధితురాలికి అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు భద్రాచలం డిపో డ్రైవర్ ఎం.ఎస్. ఖాన్. విశాఖపట్నం నుంచి భద్రాచలం వస్తున్న లహరి (నాన్ ఏసీ) బస్సులో ఒక మహిళా ప్రయాణికురాలు ప్రయాణించారు. ఉదయం 5 గంటల సమయంలో ఆమె జగన్నాథపురం వద్ద దిగిపోయారు. అయితే బస్సులో తన బెర్త్ వద్దే బ్యాగును మరిచిపోయారు. ఇంటికి వెళ్ళిన తర్వాత బ్యాగ్ లేని విషయాన్ని గమనించిన బాధితురాలు కంగారుపడుతూ వెంటనే డ్రైవర్ కు ఫోన్ చేశారు. దీంతో డ్రైవరు ఖాన్ ఆమె ఇచ్చిన సమాచారం ఆధారంగా బ్యాగ్‌ను గుర్తించారు. అనంతరం బాధితురాలు డిపోకు చేరుకోగా, డ్రైవర్ ఆమె టికెట్ వివరాలను పరిశీలించారు. బ్యాగులో ఏమున్నాయని ఆరా తీయగా..అందులో సుమారు 15 తులాల బంగారం, రూ. 4,000 నగదు, రూ. 20,000 విలువైన ఐప్యాడ్ ఉన్నట్లు ఆమె తెలిపారు. దీంతో బ్యాగును డ్రైవరు ఖాన్, డ్యూటీ కానిస్టేబుల్ డీఎన్ కుమార్, డీకేపీ రాజు, కంట్రోలవర్ బి.భానుప్రసాద్ సమక్షంలో అందజేశారు.





# యోగాతోనే విద్యార్థుల మానసిక ఉల్లాసం

- **భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్**

**భద్రాచలం, మే 12 డిడి9 వార్త**

విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా, మెడిటేషన్ వంటి ప్రక్రియలు చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన *'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'*లో భాగంగా మంగళవారం కళాశాల సమావేశ మందిరంలో రెండో రోజు విద్యార్థులకు యోగా, ధ్యానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవుతున్నారని, శారీరక, మానసిక దృఢత్వానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య సూత్రాలను విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని ఆయన ప్రబోధించారు.

**ఆరోగ్యమే మహాభాగ్యం:**

కళాశాల యోగా ఇన్స్ట్రక్టర్ డాక్టర్ నాగ సమీర మాట్లాడుతూ.. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్న సూక్తిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. మంచి ఆరోగ్యంతోనే సృజనాత్మక ఆలోచనలు వస్తాయని, అప్పుడే దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడం సాధ్యమవుతుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి పలు యోగాసనాలు వేయించి, ధ్యానం చేయించారు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 14వ తేదీన అశ్వారావుపేట రాష్ట్రస్థాయి పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం

- **వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల హాజరు**



**అశ్వరావుపేట:మే 12 (డిడి 9 వార్త)**
ఈనెల 14వ తేదీన అనగా గురువారం సాయంత్రం అశ్వారావుపేట పట్టణ సమీపంలో రాష్ట్రస్థాయి పామాయిల్ రైతుల ఆత్మీయ సమావేశం ఆయిల్ పెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు హాజరు కానున్నారు మంత్రి తుమ్మల తో పాటు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ గారు మరియు ఆయిల్ షెడ్ అధికారులు శాస్త్రవేత్తలు పాల్గొంటారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ఈ కార్యక్రమానికి రైతులు భారీ ఎత్తున హాజరుకానున్నారు తెలంగాణ వ్యాప్తంగా ఆయిల్ ఫామ్ పంటను విస్తరించాలని లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుంది 14వ తేదీన సాయంత్రం అశ్వరావుపేట సమీపంలో జరిగే ఈ రాష్ట్రస్థాయి పామాయిల్ రైతుల ఆత్మీయ సమావేశానికి అధికారులు భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు ఈ కార్యక్రమానికి పామాయిల్ రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయిల్ ఫెడ్ అధికారులు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు సమాచారం అందించారు



# నీట్ (యూజీ2026) పేపర్ లీకేజీపై సీబీఐ విచారణ జరపాలి

**హైదరాబాద్, మే 12 (డిడి9 వార్త):**
నీట్ (యూజీ2026) పరీక్ష పేపర్ లీకేజీ ఘటన దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అత్యంత తీవ్రమైన అంశమని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ అన్నారు. గతంలో కూడా నీట్ పరీక్ష నిర్వహణలో లోపాలు, పేపర్ లీకేజీ ఆరోపణలు వెలుగులోకి రావడం దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైందని తెలిపారు. మళ్లీ అదే తరహా ఘటనలు చోటుచేసుకోవడం జాతీయ పరీక్షా వ్యవస్థ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు.

డాక్టర్ కావాలనే లక్ష్యంతో మే 3న దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎంతో శ్రమించి నీట్ పరీక్ష రాశారని, ఇప్పుడు పేపర్ లీకేజీ కారణంగా పరీక్షలపై అనిశ్చితి నెలకొనడం వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక పరీక్షా లోపం మాత్రమే కాకుండా, 22 లక్షల మంది విద్యార్థుల కలలు, వారి కుటుంబాల ఆశయాలపై దెబ్బ అని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లో జరిగిన పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా అమరవీరుల స్తూపం వద్ద బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫ్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ, అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహించాల్సిన జాతీయ స్థాయి పరీక్షా పత్రాలు బయటకు రావడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. గతంలో జరిగిన తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకోకుండా మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థులు వేలాది రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ సెంటర్లలో చేరి, హాస్టళ్లలో ఉంటూ, రాత్రింబవళ్లు కష్టపడి చదువుతారని, ఒక పేపర్ లీకేజీ కారణంగా వారి శ్రమ అంతా వృథా కావడం బాధాకరమని అన్నారు.ఈ మొత్తం వ్యవహారంపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపి, పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పరీక్షా వ్యవస్థను మరింత పారదర్శకంగా, భద్రంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే నిర్లక్ష్యాన్ని దేశం సహించదని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీసీ విద్యార్థి సంఘం పోరాటం కొనసాగుతుందని విక్రమ్ గౌడ్ స్పష్టం చేశారు.



# సీఎం సహాయనిధి పేదలకు వరం : వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**జనగామ 12(డిడి 9వార్త ) బ్యూరో**

సీఎం సహాయనిధి పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద అండగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు రూ.6 లక్షల 33 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా లభిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.



# మైనర్ బాలికను అత్యాచారం చేసిన బండి భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేయాలి..

- **కేంద్ర మంత్రి బండి సంజయ్ ను బర్తరఫ్ చేయాలంటూ..**
- **బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు మణుగూరులో నిరసన తెలిపిన పార్టీ శ్రేణులు.**

**మణుగూరు.మే 12 (డి డి 9వార్త)**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని, అతడిని వెనకేసుకు వస్తున్న ఆయన తండ్రి, కేంద్ర మంత్రి బండి సంజయ్ ను వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం నాడు మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ ఎదుట మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. పోక్సో కేసు నమోదు చేసి వారం రోజులు గడుస్తున్నా నిందితుడిని ఇంకా అరెస్ట్ చేయకపోవడంపై బిఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. కేంద్ర మంత్రి పదవిలో ఉండి కొడుకును కాపాడుతున్న బండి సంజయ్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని నినాదాలు చేశారు. ఈ కేసులో మైనర్ బాలికకు న్యాయం జరిగేలా చూడాలని, బండి భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని, కేంద్ర మంత్రి బండి సంజయ్ ను వెంటనే పదవి నుంచి తప్పించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, ఎడ్ల శ్రీనివాస్,యాదగిరి గౌడ్, తడికమల్ల ప్రభుదాస్, ఆవుల నరసింహారావు, జావేద్ పాషా,దమ్మక్కపేట సర్పంచ్ మడి స్వరూప, వేల్పుల సురేష్, జక్కం రంజిత్, వడ్లూరి రాంబాబు, గంట వెంకటేశ్వర్లు, జీవిత బోశెట్టి రవి, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బండి సంజయ్ తనయుడిని వెంటనే అరెస్ట్ చేయాలి

- **- కేంద్ర మంత్రి పదవి నుంచి సంజయ్‌ను తొలగించాలి**
- **- ఎస్ఎఫ్ఐ టౌన్ సెక్రటరీ కొప్పుల రవీందర్ డిమాండ్**




**భద్రాచలం, మే 12 , డిడి9 వార్త**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయన్ని వెంటనే అరెస్ట్ చేయాలని, నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ టౌన్ సెక్రటరీ కొప్పుల రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం భద్రాచలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

తండ్రి అధికార అండతో సాయి భగీరథ విద్యాసంస్థల్లో ర్యాగింగ్, భౌతిక దాడులు, మద్యం మత్తులో విద్యార్థులపై అరాచకాలకు పాల్పడుతున్నారని రవీందర్ ఆరోపించారు. ఇటీవల ఒక మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా, సదరు బాలికే తమను 'హనీ ట్రాప్' చేసిందంటూ తప్పుడు ప్రచారం చేస్తూ కేసును తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. బాధితురాలికి మద్యం తాగించి ఈ దారుణానికి ఒడిగట్టారని, దీనివల్ల తన భవిష్యత్తు నాశనమైందని బాధిత యువతి ఆవేదన వ్యక్తం చేస్తోందని పేర్కొన్నారు.

ఈ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్న పోలీసుల తీరుపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఆయన కోరారు. పోలీసులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలే తప్ప, అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని హితవు పలికారు. బాధిత కుటుంబాన్ని బెదిరిస్తున్నట్లు సమాచారం అందుతోందని, సదరు బాలికకు ప్రాణహాని పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**ఆందోళన తప్పదు**

చట్టం ముందు అందరూ సమానమేనని, సాయి భగీరథను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని రవీందర్ డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబంపై తప్పుడు కేసులు పెట్టించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, కిషోర్, సాయి కుమార్, హేమంత్, కిరణ్ కుమార్, నరసింహ, వివేక్ వర్ధన్, సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దీపకం వర్క్‌బుక్ తయారీకి ప్రణాళికలు రూపొందించాలి

- **భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ వెల్లడి**



**భద్రాచలం , మే 12 డిడి9 వార్త**

భద్రాచలం ఐటీడీ పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలలో చదివే చిన్నారులకు విద్యాభ్యాసం ప్రాథమిక స్థాయిలో పునాది బలోపేతం కావడానికి ప్రవేశపెట్టిన ఉద్దీపకం వర్క్ బుక్ సత్ఫలితాలను ఇవ్వడంతో

ఈ సంవత్సరం కొద్దిగా మార్పులు చేర్పులతో ఉద్దీపకం వర్క్ బుక్ తయారీకి ప్రణాళికలు రూపొందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సంబంధిత ఎస్సిఆర్పిలు, ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం ఎస్సిఆర్పిలు, ఉపాధ్యాయులతో ఉద్దీపకం వర్క్ బుక్ తయారీకి ప్రణాళికలు రూపొందించడానికి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12న పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉద్దీపకం వర్క్ బుక్ లో మార్పులు, చేర్పులు చేసి మూడో తరగతి పిల్లలకు వర్క్ బుక్ నిర్వహణ నిరంతరం చేస్తూ ఉండాలని అన్నారు. ఇంగ్లీష్ వర్క్ బుక్ లో కొద్దిగా స్టాండర్డ్ పెంచి పిల్లలకు అర్థమయ్యే రీతిలో సైంటిస్ట్, మహనీయులు, సైన్స్ అలాగే ప్రపంచానికి సంబంధించిన అంశాల వివరాలు పొందుపరిచి పిల్లలు చదవడం రాయడంతో పాటు సులభంగా అర్థం చేసుకుని మేధాశక్తిని పెంపొందించుకునేలా సంబంధిత ఉపాధ్యాయులు బృందాలుగా ఏర్పడి యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఆగస్టు 31 వరకు ఉద్దీపకం వర్క్ బుక్ పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభమైన తర్వాత జూన్ 20వ తారీకు నాడు పిల్లలందరకు అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇంగ్లీష్ వర్క్ బుక్ లోని అంశాలు చిత్రాల ఆధారంగా మాత్రమే ఉండాలని, తెలుగు వర్క్ బుక్ లోని అంశాలు చాలా వరకు మార్పులు చేర్పులు చేయాలని అన్నారు. అలాగే ఏడవ తరగతి ఎనిమిదో తరగతి చదువుతున్న పిల్లలకు పోటీ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని అర్థమయ్యే రీతిలో ప్రత్యేకంగా లెక్కలు మరియు ఇంగ్లీషులో వర్క్ బుక్ తయారుచేసి వారానికి రెండుసార్లు ప్రత్యేక తరగతులు నిర్వహించి పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధన జరిగేలా ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. జిపిఎస్ పాఠశాల చిన్నారులతో పాటు ప్రైమరీ స్కూల్లో చదువుతున్న పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు పూర్తిస్థాయిలో అర్థం చేసుకొని విద్యాభ్యాసం మెరుగుపరుచుకునేల సంబంధిత ఉపాధ్యాయులు, ఎస్ సి ఆర్ పి లు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏ సి ఎం ఓ రమేష్, ఎస్ సి ఆర్ పి లు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు రక్షణ లేదు...

- **జిఎస్పి రాష్ట్ర నాయకులు,పాయం సత్యనారాయణ,పూనెం సాయి**
- **ఆదివాసుల పై దాడులకి పాల్పడ్డ గిరిజనేతరుల పై కేసులు నమోదు చేయాలి...**
- **ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో నిందితులను వెంటనే రిమాండ్ చేయాలి.**



**మే12 డిడి 9 వార్త వెంకటాపురం.**

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో ఆదివాసులకి అన్యాయం జరుగుతుందని,గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పాయం సత్యనారాయణ,పూనెం సాయి దొర ఆవేదన వ్యక్తం చేసారు.మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ సంఘం అత్యవసర సమావేశంలో జిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ,రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి హాజరై మాట్లాడుతూ. ఆదివాసులపై గిరిజనేతరులు దాడులు చేస్తున్నప్పటికీ ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో కొంత లోసుగులు తెలుసుకొని కేసులో శిక్ష తగ్గించే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. షెడ్యూల్ (తెగలు)మరియు షెడ్యూల్ కులాల రక్షణ కోసం, అట్రాసిటీ నిరోధక చట్టం,1989 రూపొందించారని ఈ చట్టాలను అధికారులు గౌరవించాలని అన్నారు.ఆదివాసులపై దాడులకు పాల్పడ్డ గిరిజనేతరులని,అధికారులు వెంటనే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ ఎస్టీలను కులం పేరుతో దూషిస్తే దాడులు చేస్తే గొండ్వానా సంక్షేమ పరిషత్ సహించబోదని తెలిపారు.ఆదివాసులకి అధికారుల పక్షాన న్యాయం జరగకపోతే ప్రధాన రహదారిపై రాస్తారోకులు నిర్వహిస్తామని తెలిపారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో అధికారులు జాప్యం జరగకుండా నిందితులకు కఠిన శిక్షలు విధించాలని కోరారు.కార్యక్రమంలో ఆదివాసి నాయకులు ఇరుప ప్రకాష్,పూనెం వరప్రసాద్,రవి,అశోక్, బన్ని,తదితరులు పాల్గొన్నారు.




# విద్యా వైద్యం ఉద్యోగ ప్రభుత్వ కార్యాలయాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన బస్ సర్వీస్ ప్రారంభించన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వరావుపేట:మే 12(డి డి 9 వార్త)**

కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పల్లె రవాణా మెరుగుపడుతుంది గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక కృషితో అశ్వారావుపేట మండల గ్రామీణ ప్రజలకు మరింత రవాణా సౌకర్యం అందుబాటులోకి వచ్చింది ఈ రోజు అశ్వారావుపేట బస్ డిపోలో కొత్తగూడెం అశ్వారావుపేట నూతన బస్ సర్వీస్‌ను ప్రారంభించారు ఈ సర్వీస్ ములకలపల్లి, జగన్నాథపురం, గండిముత్యాలమ్మ ఆలయ ప్రాంతం మీదుగా రెడ్డిగూడెం, తిరుమలకుంట, వినాయకపురం వైపుగా ప్రయాణిస్తూ మండలం లోని పలు గ్రామపంచాయతీల ప్రజలకు జిల్లా కేంద్రానికి చేరుకోవడంలో ఎంతో ఉపయోగకరంగా మారనుంది

ఈ బస్ ఉదయం 7:30 గంటలకు అశ్వారావుపేట నుంచి బయలుదేరి 9:40 గంటలకు కొత్తగూడెం చేరుకోనుంది తిరుగు ప్రయాణంలో సాయంత్రం 4:30 గంటలకు కొత్తగూడెం నుంచి బయలుదేరి 6:20 గంటలకు అశ్వారావుపేట చేరుకుంటుంది అదేవిధంగా సత్తుపల్లి డిపో నుంచి భద్రాచలం వరకు మరో నూతన పల్లెవెలుగు సర్వీస్‌ను కూడా ప్రారంభించారు ఈ సర్వీస్ ములకలపల్లి, పొగళ్లపల్లి, తిమ్మంపేట మీదుగా భద్రాచలం



చేరుకుని తిరిగి సత్తుపల్లికి ప్రయాణించనుంది

గ్రామీణ ప్రాంత ప్రజలు విద్య, వైద్యం, ఉద్యోగాలు, ప్రభుత్వ కార్యాలయాల అవసరాల కోసం సులభంగా ప్రయాణించే అవకాశం కల్పించడమే ఈ కొత్త బస్ సర్వీసుల ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు

ఈ కార్యక్రమంలో రెండు డిపోల మేనేజర్లు రాజ్యలక్ష్మి , లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ విజయ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కౌన్సిలర్లు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాలను కాపాడుతూ సేవా భావంతో సమాజానికి అండగా నిలిచే నర్సుల సేవలు వెలకట్టలేనివి..

- **అంతర్జాతీయ నర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని మణుగూరు సింగరేణి ఆసుపత్రి లో...**
- **నర్స్ లను సన్మానించి, మిఠాయిలు అందించి వారి సేవలను కొనియాడిన ఏరియా టి బి జి కెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**

**మణుగూరు.మే 12 (డి డి 9వార్త)**

ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల సాధన కోసం రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్న సింగరేణియులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం లో నర్స్ ల పాత్ర మరువలేనిదని పేర్కొంటూ ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు వారి సేవలను కొనియాడారు. అంతర్జాతీయ నర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని మణుగూరు సింగరేణి వైద్యశాలలో పని చేస్తున్న సుమారు 20 మంది నర్స్ లను మణుగూరు టి బి జి కె యస్ నాయకులు శాలువాతో సత్కరించి పూల మొక్కలు అందించి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 12 వ తేదీన నైటింగేల్ జన్మదినం. నర్స్ గా ఉండి అంకితభావంతో ఆమె రోగులకు అందచేసిన సేవలకు గుర్తుగా ఆమె జన్మదినాన్ని అంతర్జాతీయ నర్స్ డే గా గుర్తించడం జరిగిందని అలాంటి రోజు నాడు మణుగూరు సింగరేణి ఆసుపత్రిలో రోగులకు సేవలు చేసే నర్స్ లను వారి సేవలకు గుర్తుగా సన్మానించుకొని ప్రోత్సహించడం స్ఫూర్తిదాయకం అని ఆయన తెలియచేశారు. ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ దిశానిర్దేశం, హాస్పిటల్ డి వై సి యం ఓ జ్యోతిర్మయి నిరంతర పర్యవేక్షణలో హాస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. గనుల్లో కష్టపడి పనిచేసే కార్మికులు అనారోగ్యానికి గురైన సందర్భాల్లో, ప్రమాదాలు జరిగిన వేళల్లో హాస్పిటల్ కు వచ్చిన ప్రతి ఒక్కరికి నర్స్‌లు సేవలందిస్తూ ప్రాణాలను కాపాడుతున్నారని తెలిపారు. కార్మికుల కుటుంబ సభ్యులకు కూడా అత్యవసర వైద్య సహాయం, మందుల పంపిణీ, ఆరోగ్య సూచనలు అందిస్తూ నర్సులు విశేష సేవ చేస్తున్నారని తెలిపారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఆసుపత్రుల్లో విధులు నిర్వర్తిస్తూ రోగులకు ధైర్యం చెప్పడం, చికిత్సలో వైద్యులకు సహకరించడం వంటి కఠినమైన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్న నర్సుల సేవలను గుర్తించి నేడు అంతర్జాతీయ నర్స్ డే నాడు సన్మానించుకోవడం సంతోషకరమైన అంశం అని

ఈ సందర్భంగా నర్సులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవా భావం సమాజానికి ఆదర్శమని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు సుద్దాల సంపత్ కుమార్, మస్తాన్, ప్రవీణ్ కుమార్, ఇమ్రాన్ ఖాన్, కళ్యాణ్ కుమార్, మొగిలి రాజయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.






# పార్కులు, క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి ప్రాధాన్యత

- **అబ్యుదయ నగర్‌లో ఒక క్రీడా ప్రాంగణం,మూడు పార్కుల గుర్తింపు**
- **జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్ మే 12 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్లలో ఉన్న క్రీడా ప్రాంగణాలు,పార్కులను అధికారులు పరిశీలించారు. ప్రజలకు మెరుగైన క్రీడా, వినోద సదుపాయాలు అందించేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించి అభివృద్ధి చర్యలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అబ్యుదయ నగర్‌లో ఒక క్రీడా ప్రాంగణం, మూడు పార్కులను అధికారులు అభివృద్ధికి అనుకూలంగా గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు.ఆయా ప్రాంగణాల పరిస్థితులను పరిశీలించి అవసరమైన సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులకు సూచనలు చేసినట్లు చెప్పారు. ప్రజలకు మరింత మెరుగైన క్రీడా వసతులు, పచ్చదనం అందించే లక్ష్యంతో రాజేంద్రనగర్ జోన్‌లో పార్కులు,క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, ఎస్ఈ నరేందర్ గౌడ్,డీఈఈ యాదయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

# మణుగూరులో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన హనుమాన్ జన్మోత్సవ వేడుకలు..

- **భక్తి పారవశ్యంతో,ఆధ్యాత్మిక శోభతో అలరారిన హనుమాన్ టెంపుల్ ప్రాంగణం.**

**మణుగూరు. మే 12 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు పట్టణం లోని పి వి కాలనీ క్రాస్ రోడ్డు వద్ద గల హనుమాన్ ఆలయంలో మంగళవారం నాడు శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైశాఖ శుద్ధ దశమిని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వేకువ ఝాము నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మరో వైపున హనుమాన్ మాల ధరించిన స్వాములు 41 రోజులు దీక్షతో స్వామివారిని పూజించి నియమ నిష్ఠలతో దీక్షా కాలం పూర్తి చేసుకుని మంగళవారం నాడు ఆంజనేయస్వామి వారి సన్నిధిలో జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ ఇరుముడులు కట్టుకుని తమ ఆరాధ్య దైవమైన భద్రాద్రి రామయ్యను దర్శించుకుని,స్వామివారికి ఇరుముడులను సమర్పించేందుకు



భద్రాచలం బయలుదేరి వెళ్లారు. హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరైన స్వాములకు, వారి కుటుంబ సభ్యులకు, మరియు అశేష భక్తజనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు విస్తృత ఏర్పాట్లు చేశారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మరియు దాతల సహకారంతో మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా హనుమాన్ నామ స్మరణతో మారుమోగింది.

# జిల్లా కలెక్టర్ వైఖరి మార్చుకోవాలి

**జనగామ, మే 12 (డిడి 9 వార్త) బ్యూరో**

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తన నియంతృత్వ వైఖరిని మార్చుకోవాలని జనగామ జిల్లా అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విజయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొని కలెక్టర్ వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. టీ స్టాళ్లు, చిన్న వ్యాపారాలను తొలగించడం వల్ల పేద కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయని పలువురు ఆరోపించారు. ఇసుక, మట్టి రవాణాపై భారీ జరిమానాలు విధించడం వల్ల ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, పత్రికా ప్రతినిధులకు కూడా కలెక్టరేట్‌లో అవమానకర పరిస్థితులు ఎదురవుతున్నాయని విమర్శించారు. జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కలెక్టర్ వ్యవహరించాలి